తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
జనంసాక్షి
www.janamsakshi.org
హైదరాబాద్ - రంగారెడ్డి
మేడ్చల్ మల్కాజిగిరి వికారాబాద్
శుక్రవారం
29 ఆగస్టు 2025



## గంజాయి విక్రయిస్తున్న వ్యక్తులు అరెస్ట్

**శామీర్ పేట( జనం సాక్షి):** గంజాయి విక్రయిస్తున్న వ్యక్తులు అరెస్ట్ అయిన సంఘటన శామీర్ పేట పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. పక్కా సమాచారంతో గురువారం శామీర్ పేట మండలం తూంకుంట మున్సిపల్ పరిధిలోని దొంగల మైసమ్మ వద్ద ఒడిస్సా రాష్ట్రం మల్కాన్‌గిరికి చెందిన రాహుల్ కార, రాజు మడకంలు కొంపల్లి ప్రాంతంలో నివసిస్తూ సెంట్రింగ్ పని చేస్తూ జీవిస్తున్నారు. ఆ పని మీద వచ్చే డబ్బులు వారి ఆర్థిక అవసరాలకు సరిపోక పోవడంతో ఎక్కువ డబ్బులు సంపాదించాలనే ఉద్దేశంతో ఒడిశా రాష్ట్రంలోని మల్కానగిరిలో గంజాయిని తక్కువ ధరకు కొనుగోలు చేసి కొంపల్లి, దేవరయంజాల్, తూముకుంట పరిసర ప్రాంతా లలో చిన్న చిన్న ప్యాకెట్లు చేసి అమ్ముకుంటే ఎక్కువ లాభాలు వస్తాయని, ఇదివరకు ఇదే విధంగా చేసి డబ్బులు సంపాదించి దీంతో ఈ వ్యాపారం బాగా ఉందని మరల మల్కానగిరికి వెళ్లి రెండు కిలోల గంజాయిని కొనుగోలు చేశారు. దానిని తూముకుంట పరిసర ప్రాంతాలలో అమ్మడం కోసం దొంగల మైసమ్మ దగ్గర అమ్ముతుండగా విశ్వాసనీయ సమాచారంతో పోలీసులు ఆ వ్యక్తులని అదుపులోకి తీసుకున్నారు. ఈ గంజాయి కలకత్తాకి చెందిన సృష్టి చౌదరి కొనుగోలు చేసినట్లు పోలీసులు తెలిపారు. ఈ మేరకు శామీర్ పేట పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

### గణేష్ నిమజ్జనం కార్యక్రమాన్ని
## సమర్థవంతంగా నిర్వహించాలి

ఏర్పాట్లపై ఆకస్మిక తనిఖీ నిర్వహించిన శేరిలింగంపల్లి జడ్సి



6

## గణేష్ నిమజ్జనం ఘట్స్ పరిశీలించిన కమిషనర్ సాబీర్ అలీ, బాచుపల్లి సిఐ సతీష్ కుమార్



**నిజాంపేట్ ఆగస్టు 28 (జనం సాక్షి) :** నిజాంపేట మున్సిపల్ కార్పొరేషన్ లో గణేష్ నవరాత్రి ఉత్సవాల సందర్భంగా గణేష్ నిమజ్జన ఘట్స్ వద్ద నత్త నడకన జరుగుతున్న పనులను కమిషనర్ సాబీర్ అలీ దృష్టికి తీసుకెళ్లగా కమిషనర్ వెంటనే స్పందించి బాచుపల్లి పోలీస్ స్టేషన్ ఆఫీసర్ సతీష్ కుమార్ గణేష్ ఉత్సవ సమితి తో కలిసి క్షేత్ర స్థాయిలో నిజాంపేటలోని శ్రీరాములకుంట, పాపయ్య కుంట, బాచుపల్లి లోని పెద్ద చెరువు వద్ద జరుగుతున్న పనుల ఏర్పాటును పరిశీలించి పనులను త్వరితగతిన పూర్తి చేయాలని సంబంధిత ఆఫీసర్లకు ఆదేశాలు జారీ చేయడం జరిగింది. అలాగే నిమజ్జనం సాఫీగా సాగడానికి గణేష్ ఉత్సవ సమితి హిందూ నాయకుల నుండి

మిగతా6లో



# అక్రమ నిర్మాణలపై పట్టింపేటి

### ఐదు ఎకరాలలో గ్యాస్ గోదాం నిర్మాణం

- ఫైల్‌కు 40 వేలు వసూలు
- ప్రైవేట్ వ్యక్తితో లావాదేవీలు
- ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతున్న అధికారులు
- పుట్టగొడుగుల్లా కమర్షియల్ భవన నిర్మాణాలు
- ప్రజావాణిలో ఫిర్యాదు...ఆగని అక్రమ నిర్మాణం
- అడ్డుకట్ట వేయడంలో డిసీపి వైఫల్యం

➤ మెయిన్‌లో..

**మల్కాజిగిరి, ఆగస్టు 28(జనంసాక్షి) :** ప్రభుత్వ నిబంధనలను ఉల్లంఘిస్తూ, అనుమతులు లేకుండా మల్కాజిగిరి సర్కిల్ లో భారీ ఎత్తున అక్రమ నిర్మాణాల వెల్లువ కొనసాగుతోంది. ముఖ్యంగా ఇంటి నిర్మాణం కొరకు అనుమతులు తీసుకొని కమర్షియల్ భవనాల నిర్మాణాలు పుట్టగొడుగుల్లా వెలుస్తున్నా, వాటిని అరికట్టాల్సిన బాధ్యత కలిగిన టౌన్ ప్లానింగ్ అధికారులు చూసీచూడనట్లు వ్యవహరిస్తున్నారన్న ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ముఖ్యంగా ఏసిపి బాల శ్రీనివాస్ ఈ అక్రమాలను అరికట్టడంలో విఫలమయ్యారని, దీంతో ప్రభుత్వ ఆదాయానికి భారీగా గండి పడుతోందని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. సర్కిల్ కార్యాలయానికి కూతవేటు దూరంలో, యాప్రాల్, మౌలాలి, వినాయక నగర్, గౌతమ్ నగర్, ఆనంద్ బాగ్ డివిజన్‌లలో అనుమతులకు మించి భవన యజమానులు కేవలం నివాస భవనాలకు అనుమతులు తీసుకొని, వాటిని పూర్తిగా కమర్షియల్ భవనాలను నిర్మిస్తున్నారని, మౌలాలి డివిజన్ లో అసలు అనుమతులే లేకుండా ఐదు ఎకరాలలో భారీ గ్యాస్ గోదాంకు షెడ్ నిర్మిస్తున్నారు. దీనిపై స్థానికులు డిప్యూటీ కమిషనర్, జోనల్ కమిషనర్ కు లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేసిన పట్టించుకోవడంలేదని స్థానికులు మండిపడుతున్నారు.

## కమలం గూటికి చేరిన గులాబీ నేత ఎండి ఆరీఫ్

- భాజపా పార్టీ కండువా కప్పి సాధారణంగా ఆహ్వానించిన తల్లోజు ఆచారి



**తలకొండపల్లి ఆగష్టు 28(జనంసాక్షి):** తెలంగాణ రాష్ట్రంలో వచ్చే సాధారణ ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా భారతీయ జనతా పార్టీ పనిచేస్తుందని జాతీయ బిసి మాజీ కమిషన్ సభ్యులు తల్లోజు ఆచారి అన్నారు.రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండల పరిధిలోని వెల్జాల్ గ్రామానికి చెందిన ఎండి.ఆరిఫ్ భారత రాష్ట్ర సమితి పార్టీని వీడి ఆయన అనుచరులు సుమారు 250 మందితో గురువారం తలకొండపల్లి మండల కేంద్రంలో జాతీయ బిసి మాజీ కమిషన్ సభ్యులు తల్లోజు ఆచారి సమక్షంలో భాజపా పార్టీలో చేరారు.పార్టీలో చేరిన ఎండి ఆరిఫ్ తో పాటు ఆయన అనుచరులకు భాజాపా పార్టీ సభ్యత్వాన్ని అందించి,భాజపా పార్టీ కండువా కప్పి సాధారంగా పార్టీలోకి ఆహ్వానించారు.ఈ సందర్భంగా ఆచారి మాట్లాడుతూ..భారతీయ జనతా పార్టీ కుల మతాలకు అతీతంగా అన్ని వర్గాలకు సమన్యాయం చేస్తూ అందరి సంక్షేమమే ధ్యేయంగా నరేంద్ర మోడీ నాయకత్వంలో భారత్ వికసిస్తుందని అన్నారు.భారతీయ జనతా పార్టీ అమలు పరుస్తున్న పథకాలు నచ్చి బీఆర్ఎస్ పార్టీని వీడి భాజాపా లో చేరుతున్న ఎండి ఆరిఫ్,తన అనుచరులను అభినందించారు.రాబోయే రోజుల్లో తెలంగాణలో బిజెపి పార్టీ అధికారంలోకి వస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.త్వరలో జరిగే స్థానిక సంస్థ

మిగతా6లో

# తెలంగాణలో యునైటెడ్ బ్రూవరీస్

## కార్యకలాపాలు విస్తృతం

**ఖైరతాబాద్, ఆగస్ట్ 28 (జనంసాక్షి) :** భారత దేశంలో ప్రముఖ బ్రూవర్, కింగ్‌ఫిషర్, హీనెకెన్ వంటి దిగ్గజ బ్రాండ్‌లకు నిలయమైన యునైటెడ్ బ్రూవరీస్ లిమిటెడ్(యుబిఎల్) తెలంగాణలోని తమ ప్రస్తుత నిజాం బ్రూవరీలో అత్యాధునిక క్యానింగ్ లైన్ సౌకర్యాన్ని ఏర్పాటు చేయటానికి రూ.90 కోట్ల వ్యూహాత్మక పెట్టుబడిని పెడు తున్నట్లు వెల్లడించింది, ఇది రాష్ట్రంలో సంస్థ నిర్వహిస్తోన్న రెండు బ్రూవరీలలో ఒకటి.ఈ ము ఖ్యమైన చర్య భారత దేశంలో అతిపెద్ద,అత్యంత శక్తివంతమైన బీర్ మార్కెట్లలో ఒకటైన తెలంగాణాలో వేగంగా అభివృద్ధి చెందుతున్న క్యాన్ బీర్ విభాగంలోకి యుబిఎల్ ప్రవేశాన్ని సూచిస్తుందని ఈ ప్రకటనపై యునైటెడ్ బ్రూవరీస్ లిమిటెడ్ డైరెక్టర్ వివేక్ గుప్తా తెలిపారు.

# తొలి పూజ అందుకునే ఓ బొజ్జ గణపయ్య



**షాబాద్, ఆగస్టు 28 (జనంసాక్షి):** తొలి పూజ అందుకునే ఓ బొజ్జ గణపయ్య మమ్ములను కాపాడు దేవా అంటూ కొమరబండ వినాయక భక్త మండలి సభ్యులు అన్నారు. బుధవారం వినాయక చవితి సందర్భంగా రచ్చ కట్ట వద్ద భక్తిశ్రద్ధలతో గణనాథుడిని ప్రతిష్టించి ప్రత్యేక పూజలు జరిపారు. సందర్భంగా వారు మాట్లాడుతూ... ప్రతి ఏటా గ్రామంలో వినాయక చవితి కార్యక్రమాలు ఘనంగా నిర్వహిస్తామని, దీప ధూప నైవేద్యాలు స్వామివారికి సమర్పించి, భక్తి గీతాలతో భజనలు నిర్వహిస్తామని తెలుపుతూ, అన్నదాన కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఆవంచ దేవేందర్ రెడ్డి, ఉమ్మెత్తల రమేష్, పిట్టల రవి, ఈరమని బుగ్గ రాములు, గిర్మని కుమార్, నారమోని సాయికుమార్, చాకలి బుగ్గ రాములు, కట కంరాజు, ఆవంచ వెంకట్రాంరెడ్డి, పెంజర్ల ఆంజనేయులు, నారమోని బుగ్గ రాములు, కుక్కల ధర్మబిక్షం, పెంజర్ల మహేందర్ మంగలి రాములు పాల్గొన్నారు.

## బొంరాస్ పేటలో

# 15 ఏళ్లుగా మట్టి గణపతికి పూజలు

- పర్యావరణ పరిరక్షణ కోసం మట్టి గణపతులను పూజించాలి
- సెప్టెంబర్ 5న అన్నదానం,6న మెగా లక్కీ డ్రా



**బొంరాస్ పేట,ఆగస్టు 28 (జనంసాక్షి):** వినాయక చవితి పురస్కరించుకొని బుధవారం మండల కేంద్రంలోని భూలక్ష్మమ్మ చౌరస్తాలో వినాయక ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో మట్టి గణపతిని ప్రతిష్టించి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఉత్సవ కమిటీ సభ్యులు మాట్లాడుతూ గత 15 సంవత్సరాలుగా ఒకే చోట మట్టి గణపతిని ప్రతిష్టించి పూజలు నిర్వహిస్తున్నామన్నారు. 15 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా సెప్టెంబర్ 5న అన్నదానం,6న మెగా లక్కీ డ్రా నిర్వహిస్తున్నట్లు తెలిపారు.పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరూ మట్టి గణపతులను పూజించాలన్నారు. మండల వ్యాప్తంగా వాడవాడ,గల్లి గల్లిలో వినాయడిని ప్రతిష్టించి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

# బషీర్ బాగ్ అమరవీరుల త్యాగాల ఫలితమే నేడు రైతులకు ఉచిత విద్యుత్

- ఉమా మహేష్

**కుత్బుల్లాపూర్ ఆగస్టు 28 (జనంసాక్షి) :** నాడు భారత కమ్యూనిస్టు పార్టీ ల ఆధ్వర్యంలో విద్యుత్ చార్జీలకు వ్యతిరేకంగా చేపట్టిన ఉద్యమ ఫలితమే నేడు రైతులకు, సామాన్యులకు విద్యుత్తు అందుబాటులోకి వచ్చిందని సిపిఐ మేడ్చల్ జిల్లా ఉమామహేష్ అన్నారు. బషీర్బాగ్‌లో నాడు పోలీస్ తూటాలకు బలైన విష్ణువర్ధన్ రెడ్డి, రామకృష్ణ, బాల స్వాముల త్యాగాలను స్మరించుకుంటూ గురువారం జగద్గిరిగుట్టలోని అమరవీరుల స్థూపానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా జిల్లా సిపిఐ జిల్లా కార్యదర్శి ఉమా మహేష్,సిపిఐ నాయకులు మాట్లాడుతూ ప్రపంచ బ్యాంకు ఆర్థిక విధానాలకు వ్యతిరేకంగా నాడు వామపక్షాల పోరాట ఫలితమే నేడు సామాన్యులకు విద్యుత్ ఛార్జీలను తగ్గించారన్నారు. నాటి అమరుల త్యాగాలు వృధా కాలేదని అభిప్రాయపడ్డారు. నాటి చంద్రబాబు ప్రభుత్వానికి వ్యతిరేకంగా కమ్యూనిస్టులు ఇచ్చిన ఉద్యమ పిలుపును అందుకున్న వేలాది మంది రైతులు అప్పులు ప్రభుత్వానికి వ్యతిరేకంగా చేసిన పోరాటం ఎప్పటికీ గుర్తుంటుంది అన్నారు. అప్పటి ఘటనలో కుత్బుల్లాపూర్ ప్రాంతానికి చెందిన విష్ణువర్ధన్ రెడ్డి, బాలకృష్ణులు పోలీస్ కాల్పుల్లో చనిపోవడం బాధాకరమన్నారు. అమరవీరుల త్యాగాలను స్ఫూర్తిగా తీసుకొని రానున్న రోజులలో మరిన్ని పోరాటాలకు సిపిఐ పార్టీ సిద్ధం కావాలని సూచించారు.



ఈ కార్యక్రమంలో సిపిఐ మండలకు సహాయ కార్యదర్శి హరినాథ్ రావు, ప్రజెంట్ మండలి జిల్లా అధ్యక్షుడు ప్రవీణ్, సీనియర్ నాయకులు సి వెంకటేష్, కత్తుల దుర్గయ్య, ప్రజానాట్యమండలి బాబు, శాఖ కార్యదర్శి సహదేవరెడ్డి, సీనియర్ జర్నలిస్టు దప్పు రామస్వామి, సిపిఐ నాయకులు పాల్గొన్నారు.

# హయత్ నగర్ ముద్దుబిడ్డ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి జన్మదిన వేడుకలు



**హయత్ నగర్, ఆగస్టు 28 (జనంసాక్షి):** హయత్ నగర్ డివిజన్ కార్పొరేట ర్ కళ్లెం నవజీవన్ రెడ్డి ఆగస్టు 27వ తేదీన జన్మదిన వేడుకలు అభిమా నులు, బిజెపి శ్రేణుల సమక్షంలో వారి నివాసంలో ఘనంగా నిర్వహిం చారు. హయత్ నగర్ ముద్దు బిడ్డ ప్రజానాయకులు, హయత్ నగర్ డివిజ న్ ను అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తూ, నిత్యం ప్రజలకు అందు బాటులో ఉంటూ, డివిజన్ ప్రజలకు ఎలాంటి సమస్యలు వచ్చినా నేనున్నా నంటూ స్వయంగా తానే దగ్గరవుండి సమస్యలను పరిష్కరించే నాయకులు నవ జీవన్ రెడ్డి. వారి జన్మదిన సందర్భంగా పెద్ద ఎత్తున బీజేపీ నాయ కులు కార్యకర్తలు, వారి అభిమానులు, కాలనీవాసులు భాణాసంచా కాల్చి, కేకులు కట్ చేసి సంబరాలు నిర్వహించారు. ఈ కార్యక్రమం లో బిజెపి సీనియర్ నాయకులు, కార్యకర్తలు, జీవన్ అన్న మిత్ర బృందం సభ్యులు, వారి అభిమానులు, వివిధ కాలనీవాసులు, తదితరులు పాల్గొన్నారు.

# వినాయక చవితి పండుగను

## ప్రశాంతంగా జరుపుకోవాలి

- తెలంగాణ ప్రభుత్వ చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి



**తాండూరు ఆగస్టు 28(జనంసాక్షి):** వినాయక చవితి పండుగను ప్రశా ంతంగా జరుపుకోవాలని తెలంగాణ ప్రభుత్వ చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి పేర్కొన్నారు.వినాయక చవితి పండుగలో భాగంగా పలుచోట్ల ప్రతిష్టి ంచిన గణపతి దేవుడిని పూజించిన తెలంగాణ ప్రభుత్వ చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి గాంధీనగర్‌లోని శ్రీ సిద్దివినాయక ఉత్సవ కమిటీ అధ్యక్షు లు నానీ ఆధ్వర్యంలో నిర్వహించిన పూజా కార్యక్రమం లో అలాగే శాంతిన గర్ లోని ఉత్సవ కమిటీ అధ్యక్షులు కాంపౌండ్ విజయ్ భాస్కర్, వెంకట్ ఆధ్వర్యంలో నిర్వహించిన పూజలో పాల్గొని వినాయక చవితి పండుగను ప్రశాంతంగా సంతోషంగా జరుపుకోవాలని అన్నారు. వినాయక మండపాల అధ్యక్షులకు కార్యదర్శులు, హిందూ ఉత్సవ కమిటీ సభ్యులు పట్నం మహేం దర్ రెడ్డిని శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర టీపీసీసీ ప్రచార సమన్వయకర్త కరణం పురుషోత్తం రావు,గడ్డలి రవీందర్, బీదర్ రాజశేఖర్, బిర్కెట్ రఘు, శివానంద్ మడపతి, సిద్దూ అయ్యా పాల్గొన్నారు.

# గణేష్ మండపాలను సందర్శించిన

## ఎమ్మెల్యే కేపీ వివేకానంద



**కుత్బుల్లాపూర్ ఆగస్టు 28 (జనంసాక్షి) :** వినాయక నవరాత్రి ఉత్సవం పురస్కరించుకొని కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద గౌడ్ నియోజకవర్గం లోని పలు ప్రాంతాల్లో పర్యటించి వినాయకుని మండపాలను సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు ఆయనను ఘనంగా సన్మానించారు.

**గాజులరామారం డివిజన్లో :** గాజుల రామారం డివిజన్ పరిధిలోని మిథుల నగర్ ,మిథిలా సేవా సంఘం గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక మండపం వద్ద ఎమ్మెల్యే కెపి వివేకానంద గణనాథునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కుల మతాలకతీతంగా వేడుకలను నిర్వహించుకోవాలని సూచించారు. నిర్వాహకులు మండపాల వద్ద తగు జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మిథిలా నగర్ వెల్ఫేర్ అసోసియేషన్, మిథిలా సేవాసం నాయకులు రవీంద్రనాథ్ ఠాగూర్, చంగల్ రాయుడు, పోతినేని ప్రవీణ్, చంద్రమోహన్, విజయ్, శ్రవణ్, వెలగపూడి శ్రీనివాస్, రమేష్, వెంకట్, ఫాక్స్ డైరెక్టర్ పరీక్ష శ్రీనివాస్ యాదవ్, బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు విజయరామిరెడ్డి, రంగరాయ ప్రసాద్, సీనియర్ నాయకులు కస్తూరి బాలరాజ్, అడ్వకేట్ కమలాకర్, శ్రీకర్ గుప్తా, సాంబశివారెడ్డి, చిన్న చౌదరి, స్వామి, శివ నాయక్, ప్రసాద్, అర్పిత ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

# అంత్యక్రియలకు 5 వేల ఆర్థిక సహాయం



**మర్పల్లి ఆగస్టు 28 (జనంసాక్షి):** వికారాబాద్ జిల్లా మర్పల్లి మండల పరిధిలోని బూ చన్ పల్లి గ్రామానికి చెందిన గొల్ల కిష్టయ్య అనారోగ్యంతో మృతి చెందారు. ఈ విషయాన్ని తెలుసుకున్న బూచన్ పల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వెంకట్రాంరెడ్డి ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించి అంత్యక్రియల నిమిత్తం 5వేల రూపాయల నగదును బుధవారం అందజేశానని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు రవీందర్, కిష్టప్ప, సుదర్శన్, తదితరులు పాల్గొన్నారు.

# నిమ్స్ వాస్క్యులర్ విభాగంలో అధునాతన సౌకర్యాలు



**ఖైరతాబాద్, ఆగస్ట్ 28 (జనంసాక్షి) :** నిమ్స్ ఆసుపత్రిలో వాస్కులర్, ఎండోవాస్కులర్ సర్జరీ విభాగం కోసం కొత్త సౌకర్యాలను ప్రారంభించారు. ఎమర్జెన్సీ అండ్ ట్రామా బ్లాక్‌లో డాక్టర్ల క్యాబిన్, నర్సింగ్ స్టేషన్‌లను నిమ్స్ డైరెక్టర్ ప్రొఫెసర్ నాగరి బీరప్ప, రిటైర్డ్ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ ఆనంద్ కలిసి ప్రారంభించారు. ఈ కొత్త సౌకర్యా లను దివంగత కేదర్మల్ జీ అగర్వాల్ జ్ఞాపకార్థం పవన్ కుమార్ అగర్వాల్, ఆయన కుటుంబ సభ్యులు విరాళంగా అందించారు. కొత్త మౌలిక సదుపాయాలతో పాటు, ఆ విభాగానికి రూ.11 లక్షల విలువైన అధునాతన వైద్య పరికరాలను కూడా విరాళంగా ఇచ్చారు. ఇందులో మాసిమో రూట్ బీఎఫ్‌ఎం మానిటర్, సిస్టోలిక్ బ్లడ్ ప్రెజర్, పల్స్ వాల్యూమ్ రికార్డింగ్(ఎస్ బీపీ, పీవీఆర్), నియర్ ఇన్‌ఫ్రారెడ్ స్పెక్ట్రోస్కోపీ (ఎన్ఐఆర్ఎస్) ఉన్నాయి. వీటిని కొటివిటి ఇండియా లిమిటెడ్ విరాళంగా ఇచ్చింది. ఈ అత్యాధునిక పరికరాలు డాక్టర్లు వాస్కులర్ ఆరోగ్యాన్ని కచ్చితంగా అంచ నా వేయడానికి, పెరిఫెరల్ ఆర్టరీ డిసీజ్(పిఏడి) వంటి వ్యాధులను నిర్ధారించడానికి సహాయప డతాయి. మాసిమో రూట్ బీఎఫ్‌ఎం మానిటర్ అధునాతన సెన్సార్ టెక్నాలజీని ఉపయోగించి ప్రతి సంవత్సరం దాదాపు 2 వేల మంది రోగులకు చేసే రీవాస్కులరైజేషన్ విధానాల ప్రభావాన్ని అంచనా వేస్తుంది. ఈ అప్‌గ్రేడ్ ప్రతి సంవత్సరం ఆ విభాగంలో చికిత్స పొందుతున్న 20 వేల మందికి పైగా ఔట్ పేషెంట్ల సంరక్షణ నాణ్యతను గణనీ యంగా మెరుగుపరుస్తుంది. ఈ సందర్భంగా డైరె క్టర్ బీరప్ప మాట్లాడుతూ ఈ అధునాతన పరిక రాలు రోగ నిర్ధారణ సామర్థ్యాలను గణనీయంగా మెరుగుపరుస్తాయి. తద్వారా పేద, మధ్యతరగతి రోగులకు మెరుగైన, సకాలంలో చికిత్స అందించడానికి వీలు కల్పిస్తాయి. కొటివిటి ఇండియా ప్రైవేట్ లిమిటెడ్‌కు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మెడికల్ సూపరింటెండెంట్ ప్రొఫెసర్ నిమ్మ సత్యనారాయణ, డీన్ ప్రొఫెసర్ లిజా రాజశేఖర్, వాస్కులర్ సర్జరీ విభాగం అధిపతి డాక్టర్ సందీప్ మహాపాత్ర, అడిషనల్ మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ లక్ష్మీ భాస్కర్, డాక్టర్ రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

# వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కార్యవర్గాన్ని అభినందించిన కూన శ్రీశైలం గౌడ్



**కుత్బుల్లాపూర్ ఆగస్టు 28 (జనంసాక్షి) :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని సుభాష్ నగర్ డివిజన్ మోడీ బిల్డర్స్, ఎస్ ఆర్ నాయక్ నగర్ లో నూతనంగా ఏర్పడిన అసోసియేషన్ సభ్యులు కాంగ్రెస్ సీనియర్ నాయకులు, మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ ను గురువారం షాపూర్ నగర్ లోని ఆయన నివాస కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నూతన కార్యవర్గ సభ్యులకు ఆయన అభినందనలు తెలియజేశారు. అనంతరం శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ కాలనీ అభివృద్ధికి అసోసియేషన్ సభ్యులు కృషి చేయాలని సూచించారు. నూతన కార్యవర్గానికి తన వంతు సహాయ సహకారాలు ఎల్లవేళలా ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు ధనుంజయ్, ప్రధాన కార్యదర్శి చందు, ఉపాధ్యక్షులు శైలజ, కోశాధికారి జెసిరెడ్డి, కాలనీ సభ్యులు సౌరబ్ సింగ్, మోహన్ రాజు, కులకర్ణి, ఉదయన్, ఉషా కళ్యాణి, జి రాజు, వెంకట్, గణేష్, రషీద తదితరులు పాల్గొన్నారు.

# మండలంలో రెండో రోజు పూజలు
## అందుకున్న గణనాథుడు



**మర్పల్లి ఆగస్టు 28 (జనంసాక్షి):** గణనాథునికి రెండో రోజు పూజలు మండల ప్రజలు ఘనంగా నిర్వహించారు. వినాయక చవితి పర్వదినాను పురస్కరించుకొని మండలంలోని అన్ని గ్రామాల వీధుల్లో గణనాథుని విగ్రహాలు ఏర్పాటు చేసి హిందూ బంధువులందరూ ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. మర్పల్లి మండల కేంద్రంలోని 3 వార్డులో ఏర్పాటుచేసిన గదనాధునికి కాలనీవాసులు రెండవ రోజు పూజా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీ గణేష్ మండప సభ్యులు మాట్లాడుతూ మండల ప్రజలంతా ఆ గణనాధుని ఆశీస్సులు ప్రతి ఒక్కరికి ఉండాలన్నారు. ప్రజలంతా సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని ఆ భగవంతుని కోరుకుంటున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో కిచ్చుగారి మైపాల్ రెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి, నీలి వెంకట్రామ్, శ్రీకాంత్, వెంకట్ రెడ్డి, గోవర్ధన్ రెడ్డి, వడ్ల నరహరి, వడ్ల వెంకటేశం, వీరిశెట్టి, మైపాల్ రెడ్డి, జైపాల్ రెడ్డి, గాండ్ల నాగరాజ్, రాజు, వెంకట్, ఉగ్గేల్లి ఓబుల్ రెడ్డి, మధుసూదన్ రెడ్డి, పురం వెంకట్, తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు ని కలిసిన ప్రజలు



**నిజాంపేట్ ఆగస్టు 28(జనంసాక్షి):** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుందిగల్ మున్సిపాలిటీ శంభీపూర్‌లోని కార్యాలయంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గానికి చెందిన తాజా మాజీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, యువకులు, వివిధ కాలనీల సభ్యులు, మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు,ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు ని గురువారం కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసారు .ఈ సందర్భంగా పలు సమస్యలు పరిష్కరించాలని విన్నవించారు. వారు సానుకూలంగా స్పందించి ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ముందుకు వెళ్తున్నామని తెలియజేశారు. అనంతరం గణపతి ఉత్సవాల భాగంగా కార్యాలయంలో ఏర్పాటు చేసిన గణనాథుని సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించిన కార్పొరేటర్లు, తాజా మాజీ ప్రజా ప్రతినిధులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా వినాయక చవితి వేడుకలు

- మట్టి వినాయకుడిని ప్రతిష్టించి తొలిపూజ
- యాజమాన్యం బుయ్యని సరళ,శ్రీనివాస్ రెడ్డి



**తాండూరు అగస్టు 28(జనంసాక్షి):** వినాయక చవితి సంధర్భంగా ఆర్బిఓఎల్‌లో ఘనంగా వినాయక చవితి వేడుకలు భక్తి శ్రద్ధలతో యాజమాన్యం బుయ్యని సరళ,శ్రీనివాస్ రెడ్డి నిర్వహించారు.తాండూరు నియోజకవర్గంలో నియాలాల మండలం జక్కేపల్లి గ్రామసమీపంలోని రాడికల్ బయో ఆర్గానిక్స్ లిమిటెడ్ సంస్థలో ఆర్బిఓఎల్ యాజమాన్యం బుయ్యని సరళ,శ్రీనివాస్ రెడ్డి దంపతులు.మట్టి వినాయకుడిని ప్రతిష్టించి తొలిపూజ నిర్వహించారు.ఈ సందర్భంగా యాజమాన్యం బుయ్యని సరళ,శ్రీనివాస్ రెడ్డి విఘ్నాలు తోలగించి విజయాలు ప్రసాదించు వినాయక అం టూ వేడుకున్నారు.మట్టి వినాయకుడిని ప్రతిష్టించి పూజిస్తే నిమజ్జనం చేస్తే నిటికాలుష్యం ఏర్పడదన్నారు .ప్రజలం దరికీ ఆయురారోగ్యాలు, సుఖశాంతులను అందిం చాలని విఘ్నధిపతిని దంపతులు వేడుకున్నారు.

తాండూర్ ఎం.సీ.హెచ్

# ఆసుపత్రి వసతులపై ఆరా

- స్థానిక కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులు



**తాండూరు అగస్టు 28(జనంసాక్షి):** సీజనల్ వ్యాధులను దృష్టిలో పెట్టుకుని తాండూర్ మతాశిశు హాస్పిటల్ ను ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి ఆదేశానుసారం ప్రజా ప్రతినిధులు సందర్శించారు.ఈ సందర్బంగా స్థానిక నాయ కులు,హాస్పిటల్ ఆర్.ఎం.ఓ అనిల్ కూమర్, చిల్డ్రన్స్ డాక్ట ర్ సతీష్ కుమార్‌తో కలిసి హాస్పిటల్‌లో గల వార్డులను సం దర్శించి రోగులతో హాస్పిటల్‌లో గల వసతులు, సమస్యల గూర్చి అడిగి తెలుసుకున్నారు. అనంతరం స్థానిక నాయకు లు ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లడంతో వెంటనే ఎమ్మెల్యే స్పం దిస్తూ రోగులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని ఆస్పత్రి ఆర్.ఎం.ఓ అనిల్ కూమర్ తో ఫోన్ లో మాట్లాడారు.ఈ కార్యక్రమంలో మర్కెట్ కమిటీ చైర్మన్ పట్లోళ్ళ బాల్ రెడ్డి, మాజీ కౌన్సిలర్స్ పలువురు ఉన్నారు.

# స్మశాన వాటికకు స్థలం కేటాయించాలని కొలన్ హనుమంత రెడ్డిని కలిసిన కాలనీవాసులు



**నిజాంపేట్ ఆగస్టు 28 (జనంసాక్షి):** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 20, 21, 22, 23 డివిజన్లలో లో శ్రీ సాయి నగర్, దేవేందర్ నగర్, ఆదిత్య కాలనీ, బాచుపల్లి డబల్ బెడ్ రూమ్స్, రామకృష్ణ ఎంక్లేవ్, వాసవి లేఔట్, ప్రశాంతి గోల్డెన్ హిల్స్ వాసులు సర్వే నెంబర్ 186లో ఉన్న స్మశాన వాటిక స్థలం కు సంబంధించి జనాభా పెరగడం వలన ఇబ్బంది గురురవుతున్నారని ,మరో మూడున్నర అడుగు ఎకరాల భూమి కేటాయించాలని గురువారం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని బాచుపల్లి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసి వినతి పత్రం చేశారు. హనుమంత్ రెడ్డి సానుకూలంగా స్పందించి త్వరలో వారి సమస్యని పై అధికారులతో మాట్లాడి పూర్తి చేస్తానని హామీ ఇచ్చారు . ఈ కార్యక్రమంలో నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షులు కొలన్ రాజశేఖర్ రెడ్డి, డివిజన్ అధ్యక్షులు ప్రవీణ్ (లడ్డు), సీనియర్ కాంగ్రెస్ నాయకులు జి. మల్లికార్జున్, పాపయ్య, రాజు, రోహిత్, దేవ పాల్గొన్నారు.

# సిపిఎం బాచుపల్లి మండల కమిటీ ఆధ్వర్యంలో విద్యుత్ అమర వీరులకు ఘనంగా నివాళులు



**నిజాంపేట్ ఆగస్టు 28(జనంసాక్షి):** కుతుబుల్లాపూర్ నియోజక వర్గం నిజాం పేట్ మున్సిప మున్సిపల్ కార్పొరేషన్ ప్రగతి నగర్ లోని సుందరయ్య భవన్ లో గురువారం విద్యుత్ పోరాట అమరవీరుల దినోత్సవం సందర్భంగా సిపి ఎం బాచుపల్లి మండల కమిటీ ఆధ్వర్యంలో అమరవీరులకు అమరవీరుల చిత్రపటానికి పూలమాలతో ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు బి.వెంకటరామయ్య, రాథోడ్ సంతోష్ మాట్లాడుతూ 2000 సంవత్సరంలో ఆనాడు చంద్రబాబు నాయుడు ప్రభుత్వం ప్రపంచ బ్యాంకు ఆదేశాలకు అనుగుణంగా విద్యుత్ సంస్కరణ పేరిట ప్రజ లపై విద్యుత్ చార్జీలను విపరీతంగా పెంచడం జరిగింది. దానికి వ్యతిరేకంగా దీర్ఘకాలం పోరాటంతో పాటు బషీర్ బార్‌చలో అసెంబ్లీ కార్యక్రమం సందర్భ ంగా అతి కిరాతకంగా లాటిఛార్జి కాల్పులు జరిపి ముగ్గురిని పొట్టన పెట్టుకో వడమే కాకుండా అనేక మందినికి గాయాలకు కారణమయ్యారు,దానికి వ్యతిరే కంగా జరిగిన పోరాటం విద్యుత్ సంస్కరణకు వ్యతిరేకంగా ప్రపంచ బ్యాంకు కు వ్యతిరేకంగా జరిగిన మహత్తర పోరాటం.ఆనాడు అమరులైన అమరవీ రులకు జోహార్లు అర్పించారు. ఆనాడు పాలకులు దేశ సంపదను కార్పొరేట్ శక్తులకు దారాదత్తం చేయడం కొరకు, పోరాటాలను నిర్వీర్యపరిచేందుకు మత తత్వాన్ని జోడించి జెమిలిగా కార్పొరేట్లకు ఊడిగం చేస్తున్నదని అన్నారు దానికి వ్యతిరేకంగా ప్రజలందరూ పోరాటాలు చేయాలని కోరారు. పాల్గొన్నారు.

## గణేష్ ఉత్సవాలను సామరస్యంగ జరుపుకోవాలి

- దోమ ఎస్ఐ వసంత్ జాదవ్



**దోమ ఆగస్ట్ 28 (జనంసాక్షి):** వికారాబాద్ జిల్లా దోమ మండల పరిధిలోని రాకొండ గ్రామంలో శ్రీ వీరాంజనేయ వినాయక ఉత్సవ కమిటీ సభ్యులకు ఎస్ఐ వసంత్ వినాయక మండపం దగ్గర ఎలాంటి సమస్యలు తలెత్తకుండా పూజా కార్యక్రమాన్ని జరుపుకోవాలని తెలియజేశారు. నిమజ్జనం సమయంలో ఎలాంటి సమస్యలను తలెత్తకుండా జాగ్రత్తగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు చాపల వెంకటయ్య,చాపల లక్ష్మయ్య, కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు మజ్జిగ వెంకటయ్య,వడ్ల రవీందర్,చాపల నవీన్, మజ్జిగ మహేష్,చాపల ఆనంద్, బోయిని శ్రీకాంత్,మజ్జిగ నందకిషోర్,వడ్ల అభినయ్ చారి కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## మారుమూల తండాలకు రోడ్లు వెయ్యాలి

### జి.బి.హెచ్.ఎస్.ఎస్. రాష్ట్ర అధ్యక్షులు వినోద్



**దోమ ఆగస్ట్ 28 (జనంసాక్షి):** వికారాబాద్ జిల్లా పరిధిలోని తండా ప్రాం తాల ప్రజలు వర్షాకాలంలో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని జి.బి. హెచ్.ఎస్ ఎస్ రాష్ట్ర అధ్యక్షుడు వినోద్ తెలిపారు. వర్షాల సమయంలో రహ దారులు దెబ్బతిని, తండా వాసులు రాకపోకలకు ఇబ్బంది పడుతు న్నారని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ముఖ్యంగా గ్రామీణ, మారు మూల ప్రాంతాల్లో రహదారులు పూర్తిగా దెబ్బతిన్న కారణంగా విద్యార్థులు, ఉద్యోగులు, రైతులు నిత్యజీవితంలో ఇబ్బందులు పడుతున్నారని వినోద్ తెలిపారు. ప్రభుత్వం ఈ సమస్యపై తక్షణమే స్పందించి, అన్ని తండాలకు రోడ్లు వేసి శాశ్వత పరిష్కారం చూపాలని రాష్ట్ర అధ్యక్షుడు వినోద్ డిమాండ్ చేశారు.

## తుర్కయంజాల్‌లో అక్రమ నిర్మాణాలు



**ఇబ్రహీంపట్నం, ఆగస్టు 28(జనంసాక్షి):** తుర్కయంజాల్ మున్సిపాలిటీ పరిధిలో అక్రమ నిర్మాణాలు యదేచ్ఛగా కొనసాగుతున్నాయి. మున్సిపాలిటీ పరిధిలోని రాగన్నగూడ వార్డు కార్యాలయం వెనకలా అక్రమంగా పెద్ద నిర్మాణాలు జరుగుతున్న అధికారులు పట్టించుకోవడం లేదు. అక్రమ నిర్మాణదారులు పెద్ద నిర్మాణాలను కొనసాగించడం ద్వారా మున్సిపల్ ఆదాయానికి భారీగా గండి పడుతుంది. ఇప్పటికైనా అధికారులు అక్రమ నిర్మాణాల పైన స్పందించి చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

## భక్తిశ్రద్ధలతో గణనాథునికి పూజలు

- ఎన్టీఆర్ విద్యాసంస్థల్లో ఘనంగా గణపతి పూజలు



**మొయినాబాద్ ఆగస్టు 28 (జనంసాక్షి):** ప్రపంచవ్యాప్తంగా గణనాథుని పూజలు భక్తిశ్రద్ధలతో భక్తులు గణనాథునికి పూజలు నిర్వహించడం అభినందనీయమని ఎన్టీఆర్ విద్యాసంస్థల డిన్. రామారావు అన్నారు. ఊరు, వాడ గ్రామాలలో గణనాథుని పూజలు ఎంతో భక్తిశ్రద్ధలతో నవరాత్రి ఉత్సవాలను భక్తులు జరుపుకుంటారని అన్నారు. అందులో భాగంగా ఎన్టీఆర్ విద్యాసం స్థల్లో అధ్యాపకులు, విద్యార్థులు, సిబ్బంది కలిసి గణనాథునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. రెండో రోజు గురువారం విద్యాసంస్థల డిన్. రామా రావు గణనాథుని పూజలు నిర్వహించి విద్యార్థులకు స్వీట్లు పంచిపెట్టారు. దీంతో ఆ విద్యాసంస్థల్లో గణేష్ ఉత్సవాలు రెండవ రోజు సంబరాలు అంబరాన్ని అంటాయి.

## భారీ వర్షాలకు నిండుకుండలా మారిన నంది వాగు ప్రాజెక్టు

- ప్రజలకు ఇబ్బందిగా మారిన రాకపోకలు
- భారీ వర్షాల కారణంగా ప్రజలు అప్రమత్తంగా ఉండాలి అధికారుల హెచ్చరిక



**మోమిన్ పేట ఆగస్టు 29 (జనంసాక్షి):** భారీ వర్షాల కారణంగా మోమిన్ పేట నంది వాగు ప్రాజెక్టు నిండుకుండలా మారి పొంగిపొర్లుతున్నందున కాస్లాబాద్ మరియు అనుబంధ తాండాలు రాళ్లగుడపల్లి అనుబంధ గ్రామాలు ప్రజలకు రాకపోకలకు పలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు ఈ గ్రామాల ప్రజలు మండల కేంద్రానికి రావాలంటే 10 కిలోమీటర్ల దూరం నుండి టేకులపల్లి ఎన్కతల గ్రామాల నుండి తిరిగి రావాల్సి వస్తుంది ప్రస్తుతం కురుస్తున్న వర్షాలకు గ్రామాల్లో వాగులు పొంగిపొర్లుతుండడంతో ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు భారీ వర్షాల కారణంగా ప్రజలు బయటికి వెళ్ళవద్దని అధికారులు హెచ్చరిస్తున్నప్పటికీ అత్యవసర పరిస్థితుల్లో రైతులు పొలాలకు వెళ్లడానికి అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు కూరగాయ పంటలు మండలంలో వేలాది ఎకరాల్లో నష్టపోతున్నామని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తు న్నారు కొరుకు పోయాయి చేపల వేటగాళ్లకు చేపల వేటకు వెళ్లకూడదని పోలీ సులు సైతం హెచ్చరికలు జారీ చేశారు అత్యవసర పరిస్థితి వస్తే 100 హెల్ప్ లైన్ కు సహాయం పొందాలని అధికారులు హెచ్చరించారు గ్రామాల్లో పురాతన ఇండ్లు పాక్షికంగా దెబ్బతిన్నాయని పలు గ్రామాల ప్రజలు పేర్కొంటున్నారు రెవెన్యూ సిబ్బంది గ్రామాల్లో పెరిగి అంచనాలు వేయాలని జిల్లా కలెక్టర్ ఆదేశించినట్లు తెలిసింది మరికొన్ని గ్రామాల్లో పంటలు లేకపోయినా రైతుల వివరాలు సేకరించాలని వ్యవసాయ శాఖ అధికారులు గ్రామాల్లో పర్యటించాలని పలువురు ప్రజలు పేర్కొంటున్నారు గతంలో ఎప్పుడు లేని విధంగా మండలంలోని నంది వాగు ప్రాజెక్టు టేకులపల్లి అయ్యమ్మ చెరు వు రామ్నాథ్ గుడిపల్లి చెరువు ఎన్కతలలోని చిన్న చెరువు పెద్ద చెరువు చక్రం పల్లి చెరువులు భారీ వర్షాలకు పూర్తిగా నిండి ఆయకట్టు కింద పంటలన్నీ నష్ట పోయినట్లు రైతులు పేర్కొంటున్నారు ప్రభుత్వం వెంటనే స్పందించి నష్టపో యిన రైతులకు పంట నష్టపరిహారం అందించాలని పలు గ్రామాల రైతులు ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

## ఘనంగా వికలాంగుల హక్కుల పోరాట సమితి వేడుకలు



**మల్కాజిగిరి,ఆగస్టు28 (జనంసాక్షి):** వికలాంగుల హక్కుల పోరాట సమితి 18వ ఆవిర్భావ దినోత్సవాని పురస్కరించుకొని మల్కాజిగిరి చౌరస్తాలో మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా వికలాంగుల హక్కుల పోరాట సమితి అధ్యక్షులు వినయ్ వికలాంగుల హక్కుల పోరాట సమితి 18వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. వినయ్ జెండా ఆవిష్కరణ అనంతరం కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే పెన్షన్స్ పెంచి ఇస్తామని హామీ ఇచ్చి 20 నెలలు గడుస్తున్నా పెన్షన్స్ ఇవ్వడం లేదు, పెండింగ్లో ఉన్న పెన్షన్స్ వెంటనే మంజూరు చేయాలనీ డిమాండ్ చేస్తూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాలలో సదస్సులు నిర్వహిస్తూ, సెప్టెంబర్ 9న పెరేడ్ గ్రౌండ్‌లో మహాగర్జన నిర్వహింస్తున్నట్లు తెలిపారు. పోరాటాల ద్వారానే హక్కులు సాధించుకోవచ్చని ఎంఆర్ పిఎస్ జాతీయ నాయకులు మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ఇంచార్జ్ తిప్పరపు లక్ష్మణ్ మాదిగ అన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర జర్నలిస్ట్ ఫోరమ్ నాయకులు మనోహర్,షైక్ షబాన, శాంత బాయి, బండారి, 0,సోను, రజిత, వెంకటేష్,జ్యోతి, కౌసర్ బేగం, అన్నపూర్ణమ్మ, కీర్తి ,లలితమ్మ పాల్గొన్నారు.

## జంట జలాశయాల గేట్లు ఎత్తివేత



**రాజేంద్రనగర్,ఆగస్టు27(జనంసాక్షి):** ఏకధాటిగా కురుస్తున్న వర్షాలకు జంట జలాశయాలైన గండిపేట ,హిమాయత్ సాగర్ లకు వరద ప్రభావంతో మరోసారి గేట్లను ఎత్తి నీటిని దిగువ ప్రాంతాలకు వదిలారు. గురువారం ఎగువ ప్రాంతాల నుంచి వరద ఉధృతి పెరగడంతో గండిపేట జలాశయం పూర్తి నీటిమట్టం 1790 అడుగులు కాగా గురువారం సాయంత్రం వరకుచేరింది. జలాశయంలోకి 900 క్యూసెక్కుల ఇన్ఫో వరద వచ్చి చేరడంతో 1789.85 అడుగుల వరకు నీటి ప్రవాహం చేరింది. దీంతో 2704 క్యూసెక్కుల నీటిని 8 గేట్లు 3 అడుగుల మేర పైకెత్తి నీటిని దిగువ ప్రాంతాలకు వదిలారు. మరోవైపు హిమాయత్ సాగర్ జలాశయం నీటిమట్టం 1763.50 అడుగులు కాగా, జలాశయం దానికి 2500 క్యూసెక్కుల వరద చేరడంతో 17.63.25 అడుగుల వరకు నీటి ప్రవాహం చేరింది. దీంతో అధికారులు 2 గేట్లు అడుగుల మేర పైకెత్తి, మరో 1 గేటును 1 అడుగు మేర పైకెత్తి నీటిని దిగువ ప్రాంతాలకు వదిలారు. జలమండలి అధికారులు, గండిపేట మండల తహసీల్దార్ శ్రీనివాస్ రెడ్డి, బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ శరత్ చంద్ర లు జలాశయం వద్ద ఎప్పటికప్పుడు నీటి ప్రవాహాన్ని పరిశీలించి దిగువ ప్రాంతాల ప్రజలను అప్రమత్తం చేసి పునరావాస కేంద్రాలకు తరలించి ఎప్పటికప్పుడు అప్రమత్తం చేశారు.

## విఘ్నేశ్వర విఘ్నాలు తొలగించి విజయాలు చేకూర్చు

- వినాయక ఆసుపత్రి చైర్మన్ వర్త్య విఠల్ నాయక్



**తాండూరు అగస్టు 28(జనంసాక్షి):** విఘ్నేశ్వర విఘ్నాలు తొలగించి విజయాలు చేకూర్చాలని వినాయక ఆసుపత్రి చైర్మన్ వర్త్య విఠల్ నాయక్ పేర్కొన్నారు. తాండూరు పట్నంలోని శాంతి నగర్ వినాయక సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ ఆధ్వర్యంలో వినాయక చవితి వేడుకలు భక్తి శ్రద్ధలతో ఘనంగా నిర్వహిం చారు. వినాయక హాస్పిటల్ చైర్మన్ వర్త్య విఠల్ నాయక్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు .ఈ సందర్భంగా విఠ ల్ నాయక్ మాట్లాడుతూ గణనాథుని ఆశీస్సులు పట్టణ ప్రజల పై నిరంతరం ఉండాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమం లో వినాయక ఆసుపత్రి సిబ్బంది మరియూ వైద్యులు పాల్గొన్నారు.

# భారీ వర్షాల దృష్ట్యా జిల్లాలో హై అలర్ట్

- రానున్న 72 గంటల పాటు జిల్లాకు భారీ వర్ష సూచన వాతావరణ శాఖ హెచ్చరికలు
- లోతట్టు ప్రాంతాలలో నివాసం ఉండే ప్రజలు సురక్షిత ప్రాంతాలకు చేరుకోవాలి
- అత్యవసరమైతే తప్ప ఇళ్లలో నుండి బయటికి రాకూడదు.
- జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు వేమారెడ్డి

**మోమిన్ పేట ఆగస్టు 28 (జనంసాక్షి):** రానున్న 72 గంటల పాటు జిల్లాలో భారీ వర్షాల కురుస్తాయని, వాతావరణ శాఖ సూచించిందని, భారీ వర్షాల దృష్ట్యా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని,జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు వేమారెడ్డి పేర్కొన్నారు గురువారం ఆయన మాట్లాడుతూ అత్యవసరమైతే తప్ప ఇళ్లలో నుండి బయటికి రాకూడదని, ప్రయాణాలు వాయిదా వేసుకోవాలని సూచించారు. ప్రమాద కారణాల దృష్ట్యా లోతట్టు ప్రాంతాలలో నివాసం ఉండే ప్రజలు సురక్షిత ప్రాంతాలకు చేరుకోవాలని అన్నారు. జలాశయాలు చెరువులు, కుంటలను చూడడానికి వెళ్లకూడదని, జలాశయాలు నిండు కుండలా మారి ప్రమాదాలు జరగడానికి అవకాశం ఉంటుందన్నారు. పొంగి పొర్లుతున్న వాగులను దాటడానికి ప్రయత్నిం0చకూడదని అన్నారు. అధికారులు 24/7 అందుబాటులో ఉండి అప్రమత్తంగా ఉండాలని, చెరువులు కుంటలకు చూడటానికి ఎవ్వరూ వెళ్ళకుండా ప్రమాద సూచిక బోర్డ్ లను ఏర్పాటు చేసే విధంగా చూడాలన్నారు. అధికారులు ప్రత్యేకంగా తమ తమ ఏరియాలో ఉన్న చెరువులు కుంటలను సందర్శించి, ప్రమాద అంచున ఉన్న ఆనకట్టల సమాచారం అందించాలని అన్నారు. భారీ వర్షాల దృష్ట్యా పాటించవలసిన జాగ్రత్తలు:లోతట్టు ప్రాంతాల్లో నివాసం ఉండే ప్రజలు సురక్షిత ప్రాంతాలకు చేరుకోవాలి.



- అత్యవసరమైతే తప్ప ప్రయాణాలు చేయకూడదు.
- ప్రమాద కారణాల దృష్ట్యా చెరువులు, కుంటలను చూడటానికి వెళ్లారాదు.
- రైతులు పొలాలో విద్యుత్ మోటార్ల వద్ద జాగ్రత్తలు వహించాలి.
- విద్యుత్ స్తంభాలను గాని, వైర్లను కానీ చేతులతో తాకకకూడదు.
- నీరు నిలువ ఉన్న విద్యుత్ స్తంభాల దగ్గర నుండి వెళ్లారాదు.
- వాగులు వంకలు బ్రిడ్జ్ లపై నుండి పొంగి, పొరలే సమయంలో దాటాడానికి ప్రయత్నించరాదు.
- పాడైన పాత భవనాల కింద, శిథిలావస్థలో ఉన్న భవనాల ప్రక్కన నివాసం ఉండరాదు.

# గంగారం ప్రభుత్వ పాఠశాల వివికి లైన్స్ క్లబ్ వేతనం అందజేత




**శేరిలింగంపల్లి, ఆగస్టు 28 (జనంసాక్షి) :** ప్రభుత్వ విద్య ఎప్పుడూ ఉన్నత స్థానంలో ఉండాలని, ఇటు విద్యార్థులు, అటు అందులో బోధన చేసే విద్యా వాలంటీర్లు ఆర్థికపరమైన ఇబ్బందులను ఎదురు కోకూడదన్నదే లయన్స్ క్లబ్ ఆఫ్ హైదరాబాద్ ప్రధాన లక్ష్యమని లయన్స్ క్లబ్ ఆఫ్ హొప్ ప్రధాన కార్యదర్శి కొండ విజయకుమార్ తెలిపారు. ఈ మేరకు చందానగర్ డివిజన్ పరిధి గంగారం ప్రభుత్వ పాఠశాలలో గురువారం ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమానికి లయన్స్ క్లబ్ ఆఫ్ హైదరాబాద్ జోన్ చైర్మన్ బసిరెడ్డి మధుసూదన్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి కొండ విజయకుమార్ తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా గత రెండు నెలలుగా వేతనాలు అందక విద్యా వాలంటీర్ గా పనిచేస్తున్న ఒక టీచర్ కు రెండు నెలల వేతనం 24 వేల రూపాయలను తమ చేతుల మీదుగా అందజేశారు. అనంతరం మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో పనిచేసే ఉపాధ్యాయులు ఎంతో నైపుణ్యం కలిగిన వారిని, అందులో విద్యనభ్యసించే విద్యార్థులు నిరుపేద వర్గాలకు చెందిన వారిని వారన్నారు. ఇటు ఉపాధ్యాయులు, అటు విద్యార్థులు ఎట్టి పరిస్థితులలోనూ ఆర్థిక కారణాలతో ఇబ్బందులు ఎదుర్కోకూడదని తమ ఉద్దేశం అన్నారు. అందుకే ఆ విద్యా వాలంటీరు వేతనం కోసం ఇబ్బంది పడకూడదని తాము స్వచ్ఛందంగా ముందుకు వచ్చి చేయూతను అందించడం జరుగుతుందని, తమలాగే మరికొన్ని స్వచ్ఛంద సంస్థలు ముందుకు వచ్చి విద్యా వాలంటీర్లకు ఆర్థిక లోటుపాట్లు కలగకుండా బాసటగా నిలవాల్సిన అవసరం ఉందన్నారు. కాగా ప్రతి నెలా స్థానిక స్వచ్ఛంద సంస్థలు ముందుకు వచ్చి జీతాలు అందజేయడం జరుగుతుందని, ఇందులో భాగంగానే లయన్స్ క్లభ్ ముందుకు రావడం పట్ల పాఠశాల ప్రధానోపాధ్యాయులు సుభాష్ సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో లయన్స్ జోన్ చైర్మెన్ క్లభ్ ట్రెజరర్ బర్కా మల్లేశ్ యాదవ్, మారం ప్రసాద్, బస్వరాజు, అమ్మ అదర్శ పాఠశాల చైర్మెన్ భీమమ్మ, ఉపాధ్యాయ కమిటి ప్రతినిధి నరహరి పాల్గొన్నారు.

# ప్రమాదకరంగా ఉన్న చెరువులు కుంటల వద్దకు ప్రజలు వెళ్లకూడదు

- రంగారెడ్డి జిల్లా ఆదనపు కలెక్టర్ శ్రీనివాస్
- చిలుకూరు పెద్ద చెరువును అధికారులతో పరిశీలించిన అదనపు కలెక్టర్ శీనివాస్



**మొయినాబాద్ ఆగస్టు 28 (జనంసాక్షి) :** కురుస్తున్న వర్షాలతో ప్రమాదకరంగా ఉన్న నీళ్ల గుంతలు, చెరువులు, కుంటలు వాగుల వద్దకు వెళ్లకూడదని రంగారెడ్డి జిల్లా అదనపు కలెక్టర్ శ్రీనివాస్ అన్నారు. గురువారం రంగారెడ్డి జిల్లా మొయినాబాద్ మున్సిపల్ పరిధిలోని చిలుకూరు పెద్ద చెరువును అధికారులతో కలిసి ఆయన సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ..భారీ వర్షాల కారణంగా నీటితో నిండుతున్న చెరువులు, కుంటలు, వాగుల వద్దకు ప్రజలు వెళ్లకూడదని అన్నారు. ప్రమాదం పొంచి ఉన్నప్పుడు అధికారులు ప్రజలను అప్రమత్తం చేయాలని సూచించారు. చిలుకూరు పెద్ద చెరువు కలుగుపారుతుండడం అధికారులు వెంటనే ప్రయాణికులకు ఎలాంటి ఇబ్బందులు జరగకుండా తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల తహసీల్దార్ గౌతమ్ కుమార్, మున్సిపల్ కమిషనర్ ఖాజా మొయిజుద్దీన్, ఇరిగేషన్ జిల్లా అధికారి పరమేశ్వర్ చారి, మున్సిపల్ అధికారులు వెంకటేష్, చిలుకూరు గ్రామస్తులు పాల్గొన్నారు.



# మోమిన్ పేట మండలంలో గ్రామ గ్రామాల్లో భారీ స్థాయిలో వినాయక విగ్రహాలు ప్రతిష్ఠాపన

- భక్తి శ్రద్ధలతో విఘ్నేశ్వరునికి ప్రత్యేక పూజలు



**మోమిన్ పేట ఆగస్టు 28(జనంసాక్షి):** మోమిన్ పేట మండలంలోని పలు గ్రామాల్లో భారీ సంఖ్యలో వినాయక విగ్రహాలు ప్రతిష్టికారు హిందూ సోదరులు భక్తిశ్రద్ధలతో విఘ్నేశ్వరునికి ప్రత్యేక పూజలు చేశారు విఘ్నేశ్వరునికి ప్రత్యేక పూజలు చేశారు జిల్లాలోని మోమిన్ పేట మండలం దేవరంపల్లి గ్రామంలో భజన మండలి భక్తులకే ప్రతిష్టించిన విగ్రహానికి ప్రత్యేక పూజలు నిర్వహించారు మండలంలోని ఎన్కతల శ్రీ సద్గురు శంకర్ భారత్ మహారాజ్ ఆశ్రమంలో ఉన్న శనీశ్వర ఆలయంలో ప్రతిష్టించిన విఘ్నేశ్వరునికి ప్రతినిత్యం ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు ఈ కార్యక్రమంలో రాజకీయాలకతీతంగా ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# క్షణికావేశంతో పురుగుల మందు తాగి వ్యక్తి ఆత్మహత్య చికిత్స పొందుతూ మృతి



**బొంరాస్ పేట,ఆగస్టు 28 (జనంసాక్షి):** క్షణికావేశంలో పురుగుల మందు తాగి వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న సంఘటన మండల పరిధిలోని మదనపల్లి గ్రామం లో చోటుచేసుకుంది. స్థానిక ఎస్సై బాల వెంకట రమణ తెలిపిన వివరాల ప్రకారం మదనపల్లి గ్రామానికి చెందిన రాస్నం వెంకటయ్య(36) 15 రోజుల నుండి ఎక్కడికి పనికి వెళ్లకుండా మద్యానికి బానిస ఇంట్లోనే ఉంటూ ఉండేవా దని అతని భార్య విజయలక్ష్మి రోజు మద్యం తాగుతూ ఉంటే ఇల్లు ఎలా గడుస్తుందని విషయాన్ని ప్రస్తావించి భర్తను మందలించింది. దీంతో క్షణికా వేశానికి గురైన వెంకటయ్య ఈనెల 24న రాత్రి 10:30 గంటలకు ఇంటి వెనకకు వెళ్లి మద్యం మత్తులో గడ్డి మందులు తాగి మరల ఇంటికి వచ్చి గడ్డి మందు తాగినట్లు భార్యతో చెప్పాడు. విషయం తెలుసుకున్న భార్య విజయలక్ష్మి తాండూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా అక్కడి నుండి వికారాబాద్ ఆసుపత్రిలో చికిత్స అనంతరం డాక్టర్ల సలహా మేరకు హైదరాబాదులోని గాం ధీ ఆసుపత్రికి తరలించారు. గురువారం ఉదయం 4 గంటలకు చికిత్స పొందు తూ మృతి చెందడం జరిగిందని ఎస్సై తెలిపారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు వెల్లడించారు.

# స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధమవుతున్న మండల స్థాయి అధికారులు

- ఎన్నికల జాబితాలో అభ్యంతరాలు ఉంటే అధికారులు దృష్టికి తీసుకురావాలి



**మర్పల్లి ఆగస్టు 28 (జనంసాక్షి):** స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధమవుతున్న అధికార యంత్రాంగం గురువారం మండల ప్రజా పరిషత్ కార్యాలయం మర్పల్లి యందు రెండవ సాధారణ ఎన్నికలు 2025, గ్రామపంచాయతీ, వార్డు సభ్యుల ఓటర్లిస్టు, పోలింగ్ కేంద్రాలలో గ్రామ గ్రామాల యందు డిస్ప్లే చేయనైనది. ఈ ఓటర్ లిస్ట్, పోలింగ్ కేంద్రాల డ్రాఫ్ట్ లిస్ట్ లో అందులో ఎటువంటి అభ్యంతరాలు ఉన్న ఆ గ్రామ కార్యదర్శిలకు తెలపాలన్నారు. ఆగస్టు 30న ఉదయం12.00 గంటలకు మండల ప్రజాపరిషత్ కార్యాలయం నందు అన్ని రాజకీయ పార్టీల అధ్యక్షులు సమావేశము ఏర్పాటు చేయడమైనది. ఇట్టి సమావేశం యందు అభ్యంతరాలు ఉన్నచో, మండల పరిషత్ అభివృద్ధి అధికారి మండల ప్రజా పరిషత్ కార్యాలయం మర్పల్లి యందు తెలుపగలరని వారు వివరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో జయరాం, సూపరింటెంట్ కృష్ణారావు, ఎంపీ ఓ శ్రీనివాస్, మల్లికార్జున్, షఫీ పాల్గొన్నారు.

